క్లుప్తంగా

చెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడులోని ఊరచెరువులో అనుమతి పొందిన దానికంటే అదనంగా మట్టిని తరలించారని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం మైనింగ్, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు తవ్విన ప్రాంతంలో కొలతలు తీసుకెళ్లారు. మైనింగ్ ఏడీ సాయినాథ్‌ను వివరణ కోరగా ఎంతమేర మట్టిని తవ్వారో కొలతలు తీసుకున్నామని వారం రోజుల్లో కలెక్టర్‌కు సమగ్రమైన నివేదిక అందిస్తామని తెలిపారు.

డిప్యూటీ సీఎంకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న బిల్ కలెక్టర్లు

ఖమ్మంవన్‌టౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఖమ్మంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బిల్ కలెక్టర్లు వినతిపత్రం అందజేశారు. బిల్ కలెక్టర్లకు గృహజ్యోతితో జరిగిన అన్యాయం వివరించగా భట్టి సానుకూలంగా స్పందించారు. బోడపట్ల కష్టయ్య, రమేష్, సత్యనారాయణ, హరిక్రిష్ణ, రహీం, నరేష్, జగన్, జాని, సాయిదినేష్, కన్నయ్య, సాగర్, పాల్గొన్నారు.

వసతిగృహంలో ప్రవేశాలు ప్రారంభం

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో ఈ విద్యా సంవత్సరానికి 3 నుంచి పదోతరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ మీడియం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు వసతిగృహ సంక్షేమాధికారి జె.వేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించి తరువాత బీసీ, ఎస్టీ, ఓసీ విద్యార్థులకు రిజర్వేషన్ ప్రకారం ప్రవేశం కల్పిస్తామని, 9492309964 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మిషన్ భగీరథ సర్వే

రఘునాథపాలెం: మండలంలోని మిషన్ భగీరథపై సర్వే కొనసాగుతోంది. ఈ మేరకు నల్లాలు, కనెక్షన్లు, నీటి సరఫరాపై ఆరా తీస్తున్నట్టు ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం నాటికి 11,200 ఇళ్ల సర్వే పూర్తవ్వగా 300 ఇళ్లకు నల్లాలు లేనట్టు గుర్తించామన్నారు.

నివాళి

కూసుమంచి: సినీ గేయ రచయిత, కవి, గాయకులు అయిన చందాల కేశవ దాసు జయంతి సందర్భంగా గురువారం మండలంలోని నాయకన్‌గూడెంలో కేశవదాసు స్మారకం వద్ద తహసీల్దార్ సురేష్‌కుమార్ నివాళులర్పించారు. సుబ్బారావు, కేశవదాసు కళాపీఠం అధ్యక్షులు కొత్తా శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మా, గోవిందరెడ్డి, భీష్మాచారి, వీరభద్రం, కృష్ణమూర్తి, తులసీరామ్ పాల్గొన్నారు.

ఎన్‌టీఏను రద్దు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: జాతీయ పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టీఏ, విద్యామంత్రిత్వ శాఖలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని, ఎన్‌టీఏను తక్షణమే రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తల సమావేశం సుందరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత, జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు, వినోద్ , మనోజ్, చరణ్, వెంకటేష్, అనూష, శివాని పాల్గొన్నారు.

సమస్యలపై సర్వే

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర వ్యాప్తంగా యువజనుల సమస్యలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో జరిగిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్వేలో యువత పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు షేక్ బషీరుద్దీన్, చింతల రమేష్, నరేష్, పటాన్ రోషినిఖాన్, వీరబాబు, శ్రీను, ముత్తారావు పాల్గొన్నారు.

యోగా దినోత్సవం

ఖమ్మం సహకారనగర్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆధ్యాత్మిక విశ్వగురువు, వైజ్ఞానిక రుషి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ స్రవంతితోపాటు రఘువరన్, జోన్ ఇన్‌చార్జ్ రవికుమార్, రామారావు, రవీంద్రబాబు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ పరిధిలో వెలుగుమట్ల, బాలపేట, గోపాలపురంలో గ్రామాల్లో కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగా ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది. ఆసనాలు ఆరోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుద్యాన్ని, మానసిక స్థిరత్వాన్ని ఇనుమడింప చేస్తాయి. దేశవ్యాప్తంగా నేడు (శుక్రవారం) యోగా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

– ఖమ్మం స్పోర్ట్స్



ఒంటికి యోగా మంచిదేగా..

నేడు యోగా దినోత్సవం
- మానసిక స్థిరత్వానికి ధ్యానం
- శారీరక సమతుల్యతకు ఆసనాలు దోహదం
- అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు కృషి



యోగాసనాలు వేస్తున్న నగరవాసులు



యోగాతో ప్రయోజనాలు

ఆరోగ్యంతో ఉండటమే కాక చురుకుగా తమ పనులను పూర్తి చేసేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుంది. నిత్యం యోగా చేయడంతో మానసిక ప్రశాంతత ఉంటుందని యోగ గురువులు చేబుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, తలనొప్పి, సైనస్, మలబద్ధకం, కిడ్నీ వ్యాధులు, అధిక బరువు, నిద్రలేమి, మహిళలకు గైనిక్ సమస్యలను యోగాసనాలు ద్వారా తగ్గించుకునే అవకాశం ఉంది. అంతేగాక శారీరక ధృడత్వం కలిగి ఉంటారు. యోగా కోసం ప్రత్యేక స్థలం అవసరం లేదని ఇంట్లో నిత్యం రోజుకు ఒక గంట పాటు ఆసనాలు, ధ్యానం చేస్తే సరిపోతుందని గురువులు చెబుతున్నారు.

పూర్తి అవగాహన కోసం..

యోగాపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. మారుతున్న కాలనుగుణంగా నిత్యం వ్యాయామం చేసే అలవాటు పరిపాటిగా మారింది. జిల్లాలో యోగా సెంటర్లను అధికంగా ప్రజలు ఆశ్రయిస్తున్నారు. దయం 4 నుంచి 7 గంటల వరకు యోగా సాధనాలను ఆసనాలు, ధ్యానం లాంటి ప్రక్రియలను చేస్తునే ఉన్నారు. తమ ఆర్యోగం బాగుపడాలంటే తమ దగ్గరే ఉందని అధిక శాతం మంది ప్రజల విశ్వాసం. ఉద్యోగులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా యోగాలో శిక్షణ పొంది తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. వృద్ధులు కూడా అధిక సంఖ్యలో యోగా చేస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఖమ్మం స్పోర్ట్స్: జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలోని గోళ్లపాడు చానల్ పార్కులో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు బీవీకే శర్మ, ఆర్.వెంకన్న మాట్లాడుతూ... పతంజలి యోగా సెంటర్‌లో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. ఉచితంగా యోగా, ప్రాణాయామం, ధ్యానంలో శిక్షణ ఇస్తున్నామని దీనిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు

యోగాపై అవగాహన అవసరం



ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరికి యోగాపై అవగాహన అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే ఆసనాలను ఆచరించాల్సిందే. యోగా చేస్తే చెడు వ్యసనాలను నిర్మూలించే అవకాశాలుంటాయి. ఈ ఏడాది క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే యోగా దినోత్సవాన్ని ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలి.

– టి.సునీల్‌కుమార్‌రెడ్డి, డీవైఎస్‌ఓ

ప్రతీ ఒక్కరు ఆచరించాలి



సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యోగా ఆసనాలను నిత్యం శారీరక శ్రమతో కూడిన వ్యాయామంగా గుర్తింపు పొందింది. యోగా వల్ల చెడువ్యసనాలు, వ్యాధులు, అలసట తగ్గిపోయి చురుకుగా తమ పనులను చేసుకునే అవకాశాలు ఉన్నాయి. యోగాను ప్రతీ ఒక్కరు ఆచరించాలి.

– బీవీకె శర్మ, యోగా గురువు

మానసిక, శారీరక సమతుల్యత



నిత్యయోగా సాధనతో మానసిక, శారీరక, సమత్యులత కలిగి ఉంటాం. అంతే కాకుండా వీటిల్లో ఎదురయ్యే మానసిక సమస్యల నుంచి శారరక సమస్యల నుంచి అధిగమించడమే కాకుండా రుగ్మతల నుంచి సునాయాసంగా బయటపడాటానికి యోగా దోహదం చేస్తుంది.

– అనిశెట్టి సరస్వతి, యోగా శిక్షకురాలు

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మంగీలాల్

తిరుమలాయపాలెం: మండలంలో పడమటితండా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంపీపీ బోడ మంగీలాల్‌నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఖమ్మం లీగల్: వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, చట్ట ప్రయోజనాలను తెలుసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు అన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అట్టడుగు వర్గాల వారికి, సంవత్సర ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్నవారికి ఉచితంగా ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేలా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యం. వలరాజు, ఏఐడీ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ హరిప్రసాదరావు, కో ఆర్డినేటర్లు కె. శ్రీనివాస్, రాజేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల చరిత్ర మహోన్నతమైంది

కూసుమంచి: కమ్యూనిస్టుల చరిత్ర మహోన్నతమైనదని సీపీఎం నాయకులు బోడపట్ల రవిందర్, ఎర్రా శ్రీనివాసరావు అన్నారు. సీపీఎం పార్టీ సభ్యులకు నిర్వహించనున్న రెండురోజుల రాజకీయ శిక్షణ తరగతులు గురువారం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వారు పలు అంశాలపై శిక్షణను అందించారు. పార్టీ మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, తోటకూరి రాజు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం: ఈనెల 21, 22 తేదీల్లో జరిగే సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో గ్రూప్ మీటింగ్‌ల్లో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నులిపురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం

నులిపురుగుల నివారణతో పిల్లల్లో మెరుగైన ఆరోగ్యం ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: మాత్రలు వేస్తున్న ఎంపీపీ ఉమా



నేలకొండపల్లి: కోనాయిగూడెంలో..



ఖమ్మంఅర్బన్: మాత్రలు పంపిణీ..



కామేపల్లిలో..



తిరుమలాయపాలెంలో..

పూడిక తొలగింపు..



పూడిక తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని 25వ డివిజన్‌లో కుమ్మరిబజార్ మర్రిచెట్టు సెంటర్‌లో ఉన్న బావిలో పూడికను నగర పాలక సిబ్బంది గురువారం తొలగించారు. గురువారం సాక్షిలో ప్రచురితమైన 'సమస్యలతో సతమతం' అనే కథనానికి అధికారులు స్పందించారు. చెత్త పేరుకుపోయి దుర్గంధం వెలువడుతుండటంతో పనులు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని బురహాన్‌పురం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో రామాలయం, మైక్రోవేవ్ 11 కేవీ ఫీడర్స్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, ఏబీ స్విచ్ రిపేర్ల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏడీఈ నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బురహాన్‌పురం, మామిళ్లగూడెం, మయూరిసెంటర్, వైరా రోడ్, బస్ డిపో రోడ్, రామాలయం సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. టౌన్–4 పరిధిలోని దంసులాపురం సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు అగ్రహారం కాలనీ, ఎస్‌ఆర్ హోమ్స్, దంసులాపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ, సీతారాంపురం, కొత్తూరు, బృందావనం కాలనీ, లోటస్ హిల్స్, శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 11, 13, 14లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఇన్‌చార్జ్ ఏఈ ఎండీ.అబ్దుల్ ఖదీర్ తెలిపారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని రోటరీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి11కేవీ శ్రీనగర్ కాలనీ ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు శ్రీనగర్ కాలనీలోని 1 నుండి 16 రోడ్లు, మధురానగర్‌లోని రోడ్డు నంబర్ 7నుంచి 16 వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని అర్బన్ సెక్షన్ ఏఈ అశోక్ తెలిపారు.

బాబా ఆలయంలో పూజలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లోని సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు, అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

పది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

ఖమ్మం సహకారనగర్: పది రోజుల్లో ఖమ్మం జర్నలిస్టుల జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి కేటాయించిన భూమిని పది రోజుల్లో అప్పగిస్తామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. జర్నలిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీయూడబ్ల్యూజే–ఐజేయూ ప్రతినిధులు గురువారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సొసైటీకి ప్రభుత్వ జీఓ 147 ప్రకారం 23.2 ఎకరాల భూమిని త్వరలోనే అప్పగిస్తామని తెలిపారు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లుతో పాటు నర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, కృష్ణ మురారి, నలజాల వెంకట్రావు, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, శ్రీధర్, మైసా పాపారావు, శ్రీనివాసరావు, శివానంద, మోహిద్దీన్, నామా పురుషోత్తం, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, ఏలూరి వేణు, మేడి రమేష్, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు జ్ఞాపిక ఇస్తున్న నాయకులు

జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలం కేటాయిస్తాం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయించి త్వరలో సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నేతలు కలెక్టరేట్‌లో గురువారం సన్మానించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి తదితరులు ఇళ్ల స్థలాల అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. జీఓ 147 ప్రకారం ప్రభుత్వం 23ఎకరాల భూమిని కేటాయించినా అందులో ఎనిమిది ఎకరాలు అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యేమ్నాయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. యూనియన్ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జి.ప్రశాంత్‌రెడ్డి, నాయకులు అమరవరపు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావుతో పాటు శెట్టి రజనీకాంత్, దుంపల భాస్కర్, మందుల ఉపేందర్, ఆడెపు ఉపేందర్, ఎలమందల జగదీష్, సాయి, సాయి కార్తీక్, గువ్వల రాజు, గణేష్, సతీష్, కల్లూరి గణేష్, లంక సునీల్, దేవేందర్, తోట గణేష్, వెంపటినాయుడు, మోదుగు శ్రీధర్, రాజు,వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి



సభ్యులతో బిషప్ సగిలి ప్రకాష్

నేలకొండపల్లి: కుట్టు మిషన్‌తో మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ సూచించారు. మండలంలోని చెరువుమాధారంలో ఏపీలోని సాంఘిక సంస్థ మరియు సౌత్ ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం ను వినియోగించుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ సౌత్ ఇండియన్ బ్యాంక్ డీజీఎం శశిధర్, సంస్థ కార్యదర్శి ప్రసాద్, ఫ్రాంచీస్, కరుణగిరి బ్రాంచి మేనేజర్ మణికంఠ శర్మ, పాదర్ ఫ్రాంచీస్, కొమ్ము అంతోని, జయరాజు, విజయ్, పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో నూతన విధానం

ఖమ్మంరూరల్: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నూతన పద్ధతుల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబోధనకు శ్రీకారం చుట్టినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ చావా కమలప్రియ అన్నారు. మండలంలోని మద్దులపల్లిలో యూత్‌ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి,షామిలి, సంధ్యారాణి, హిమబిందు, షకీరా, అరుణ, జ్యోతి, సువర్చల, సావిత్రి, రాజకుమారి, విజయలక్ష్మి, గీత, లక్ష్మి, రాజకుమారి, అమ్మన్‌రాజు, అశోకరాణి తదితరులు పాల్గొన్నారు.

రేపు సహస్ర గళార్చన

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో శనివారం సహస్ర గళార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పారాయణం చేయదలచిన భక్తులు దేవాలయం కౌంటర్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 8886579797 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

హామీలు తక్షణమే అమలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని, ప్రతీ ఏటా బడ్జెట్ తగ్గిస్తూ వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని అడిగిన ప్రతి కూలీకి ఉపాధి పని చూపించాలన్నారు. సింగరేణి మండలం ఎర్రబోడులో పోలీస్, అటవీ శాఖ అధికారులు పోడు సాగుదారులపై వేధింపులు ఆపాలన్నారు. నాయకులు మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాసరావు, పొన్నగంటి సంగయ్య, కొండబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుడు సుగ్గల ఈశ్వరలింగంను ఉద్యమకారులు గురువారం ఖమ్మంలోని ఆయన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా తొలి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కాంతేశ్వరావు మాట్లాడగా వెంకటేశ్వర్లు, కృష్ణబాబు, కోటం బాబులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలి

ఖమ్మంమయూరిసెంటర్: అర్హులైన పేదలకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. గురువారం డాబాల బజార్ ప్రాంతంలో రవీందర్ నాయక్ అధ్యక్షతన సీపీఐ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు ఇచ్చిందని, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనాథ బాలుడికి ఉచిత విద్య

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గుట్టలబజార్ లోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఒక అనాథ బాలుడికి ఉచిత విద్యను అందిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష గౌతమ్ తెలిపారు. అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు తమ ఆశ్రమంలో పెరిగిన బాలుడికి పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు గురువారం పాఠశాలలో ప్రవేశం కల్పించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్, గుంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'నీట్' లీకేజీపై విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

ఖమ్మంమయూరిసెంటర్: నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు ఉన్నాయని, పరీక్ష పేపర్ లీకేజీ అయిందని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. గురువారం ఏఐఎస్‌ఎఫ్ సంఘ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన సమావేశంలో పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. వెంటనే ఈ పరీక్షపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసే వరకు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, టి.ప్రవీణ్, వి.వెంకటేష్, జి.మస్తాన్, బషీరుద్దీన్, ఎస్ఎస్‌యుఐ నాయకులు ఆసిఫ్, ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, సుధాకర్, లక్ష్మణ్, రాకేష్, నాగరాజు, రోహిత్, అయ్యప్ప, రాజు, ప్రభాస్ పాల్గొన్నారు.

లీకేజీ దోషులను శిక్షించాలి

నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. నగరంలోని సరిత క్లినిక్ సెంటర్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, నాగేశ్వరరావు, కష్ణ, పిన్నింటి రమ్య, ఎస్.కె.బషీర్, ఆర్.ప్రకాష్, యాకయ్య, పి.నాగసులోచన, అమరావతి, జానకిరాములు, ప్రవీణ్, చింతల రమేష్, గద్దల రత్తమ్మ, ఎస్‌కె.సైదులు, నాగరాజు పాల్గొన్నారు.